పేదింటి ఆడబిడ్డలకు వరం

శంషాబాద్ రూరల్, జనవరి 23: పేదింటి ఆడ బిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. బుధవారం శంషాబాద్ పట్టణంలోని వైఎన్ఆర్ గార్డెన్‌లో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక ఇబ్బందులు రాకుండా ఉండేందుకు కేసీఆర్ సారథ్యంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన చెక్కులను పంపిణీ చేశామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

28న ప్రతిభా పురస్కారాలు

కాచిగూడ, జనవరి 23 : మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా పది, ఇంటర్‌లో 90 శాతం, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సుల్లో 80 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కాచిగూడ మున్నూరుకాపు సంఘంలో ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ఎం.ఆర్. వెంట్రావు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు పాండురంగారావు, రాఘవేందర్, పిల్లి శ్రీనివాస్, మందా సూర్యాప్రకాశ్ పాల్గొన్నారు. వివరాలకు 040 – 2465 8160, 94916274 04లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

సీపీఆర్‌పై అవగాహన

మెహిదీపట్నం జనవరి23 : గుండెనొప్పి వచ్చిన సమయంలో సమయస్ఫూర్తిగా వ్యవహరించాలని గోల్కొండ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. మంగళవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా నేతృత్వంలో నిర్వహించారు.

నిధులు నిలిపేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రూ.175 కోట్లు వెంటనే విడుదల చేయాలి
- పేదల కాలనీలపై ఎందుకింత వివక్ష
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జనవరి23 : గతంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ మహేశ్వరం నియోజక వర్గం అభివృద్ధికి రూ.175 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను నిలిపివేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. జల్‌పల్లి మున్సిపాలిటీ సమస్యలపై మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులతో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మంజూరు చేసిన రూ.175 కోట్ల ప్రత్యేక నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలంటే నిధులు కావాలన్నారు. ఉన్న నిధులు నిలిపి వేస్తే అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ప్రస్తుతం జల్‌పల్లి మున్సిపాలిటీలో రూ.45 కోట్లకు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు. అభివృద్ధి పనుల విషయంలో జాప్యం చేయకూడదన్నారు. త్వరిత గతిన పనులు పూర్తి చేయాలన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ రూ.25 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. అవికూడా రద్దు చేయడం సమంజసం కాదన్నారు. పేద ప్రజల పై ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే రద్దు చేసిన నిధులను విడుదల చేయాలన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో పేదరికంలో మగ్గుతున్న ప్రజలు ఉన్నారన్నారు. తాగునీటి ఎద్దడిని నివారించడానికి రిజర్వాయర్లు, పైపులైన్ పనులు చేయడం జరుగుతుందన్నారు. అసంపూర్తిగా ఉన్న చోట పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గతంలో వేసిన బోర్లకు కూడా మరమ్మతులు చేయించాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కడ చూసిన చెత్తాచెదారంతో నిండిపోయిందన్నారు. పర్యావేక్షణ లేకుండా పోయిందన్నారు. స్వచ్ఛ మున్సిపాలిటీగా మారాలంటే సిబ్బందిని ఇతర పనులకు కేటాయించ కూడదన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్లా సాదీ, వైస్ చైర్మన్ సర్వానాజ్, కమిషనర్ వసంతం, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

మన్సూరాబాద్ డివిజన్ హకీమాబాద్‌లో మార్నింగ్ వాక్‌లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, జనవరి 23 : ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అత్యుత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని చేపట్టి 37వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మంగళవారం మన్సూరాబాద్ డివిజన్ హకీమాబాద్, ఆగమయ్య కాలనీల్లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తామన్నారు. కాలనీల్లో తప్పకుండా నూతన డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడుతామన్నారు. 30 ఏండ్ల క్రితం నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, నాయకులు జగదీశ్‌యాదవ్, నాగరాజు, రఘువీర్‌రెడ్డి, బాలరాజు గౌడ్, రుద్రయాదగిరి, అఖిల్, ఆంజనేయులు, చారి, రవి, సతీశ్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

శివగంగా థియేటర్ పక్కన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

ఎల్బీనగర్, జనవరి 23 : ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేస్తే సహించేది లేదని సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ అరుణకుమారి హెచ్చరించారు. మంగళవారం గడ్డిఅన్నారం డివిజన్ శివగంగా థియేటర్ పక్కన నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ అరుణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమంగా షెడ్డు నిర్మాణం చేస్తున్న నేపథ్యంలో అట్టి నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగిందని వివరించారు. భవన నిర్మాణదారులు నిబంధలను పాటించకుండా నిర్మాణాలు చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే అక్రమ నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ చేసి కూల్చివేస్తామన్నారు. శివగంగా థియేటర్ పక్కన అక్రమ నిర్మాణానికి నోటీసులు జారీ చేసిన అనంతరం కూల్చివేసినట్లు తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ అక్బర్

మలక్‌పేట, జనవరి 23: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ అక్బర్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మూసారాంబాగ్‌లోని రజక సంఘం భవనంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారని, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలిన సూచించారు. కాంగ్రెస్ నాయకులు అశ్వక్, మదన్‌బాబు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సోహైలుద్దీన్, జాఫర్, వీఎన్.రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

కరసేవకులకు ఘన సన్మానం



సైదాబాద్ శ్రీ శివాంజనేయ మందిరం, సనాతన హిందూ సేవా సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అయోధ్య శ్రీరామ మందిరం విముక్తి కోసం, 1990,1992 సంవత్సరాల్లో జరిగిన కరసేవలో పాల్గొన్న నాటి ఆత్మాహుతి దళ ఇన్‌చార్జి సుభాశ్ చందర్జీ, కరసేవకులు చిల్కూరి రాంరెడ్డి, శ్రీనివాస్ చందర్జీ, జయపాల్‌రెడ్డి, నర్సంహచారి, సహదేవ్‌యాదవ్, బాలకృష్ణ, సుధీర్ రెడ్డి, అశోక్‌గౌడ్, బాలకృష్ణ గౌడ్‌లతోపాటు మరో 30మందికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, మెమోంటోలను అందజేసి ఘనంగా సత్కరించారు. – సైదాబాద్, జనవరి 23

మైనార్టీ గురుకులంలో విద్యార్థులను చేర్పించండి

ర్యాలీ నిర్వహిస్తున్న సైదాబాద్ తెలంగాణ గురుకుల మైనార్టీ పాఠశాల ఉపాధ్యాయులు

సైదాబాద్, జనవరి 23 : తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ మంగళవారం చావునీ డివిజన్‌లో పాఠశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యాసాగర్ మాట్లాడుతూ పాఠశాలలో 5వ తగరతి చదువుకునే మైనార్టీ విద్యార్థుల కోసం అడ్మిషన్ల ప్రక్రియ మొదలైందని, కేవలం 30 సీట్లు మాత్రమే ఉన్నాయని అందుకోసం ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. నాన్ మైనార్టీ సీట్లు 6, 7, 8, 10 తరగతుల్లో ఒక్కొక్క సీటు మాత్రమే ఉందని, బ్యాక్‌లాగ్ సీట్ల కోసం మైనార్టీ అభ్యర్థులు అర్హులని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ షేక్ మునీర్, ఆర్‌కే రెడ్డి, ఆనంద్, నర్మద, హరీశ్, ప్రభాకర్, శ్రీను, ఆసిఫీయా, కవిత తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికుల సంఘం నాయకులు

కందుకూరు. జనవరి 23 : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సంఘం నాయకులతో కలిసి మంగళవారం ఆర్‌డీవో సూరజ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులపై ప్రధానోపాధ్యాయుల వేధింపులను ఆపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల దాటిన వేతనం ఇవ్వక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. కోడి గుడ్డు ధర మార్కెట్‌లో రూ. 7.30 ఉండగా ప్రభుత్వం మాత్రం రూ. 5 మాత్రమే చెల్లిస్తుందన్నారు. రూ.3వేల నుంచి రూ. 6వేలకు వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. చాలీచాలనీ వేతనాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూరగాయల బిల్లులను పెంచాలని కోరారు. ప్రతి నెల 5వ తేదీ లోపు మెస్ చార్జీలతో పాటు వేతనాలను చెల్లించాలని ఆయన కోరారు. ప్రభుత్వమే గ్యాస్, వంట పాత్రలతో పాటు తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి శ్రీనివాస్, కిషన్‌జీ అశ్విని, శైలజ, జంగమ్మ, అండాలు, రజినీ, కళమ్మ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

అయోధ్యలో శ్రీబాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలోని శ్రీ లక్ష్మి వైట్ హౌస్‌లో హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ జ్యువెల్లరీ షాపింగ్ కాంప్లెక్స్‌లో శ్రీరామ చంద్రుడికి షాపింగ్ కాంప్లెక్స్ అధ్యక్షుడు పెద్ది జగదీశ్, ప్రధాన కార్యదర్శి తడక రమేశ్ తదితరులు పూజలు నిర్వహించారు. –ఆర్కేపురం జనవరి 23

ఘనంగా శ్రీరామ పాదుక పట్టాభిషేకం

సైదాబాద్, జనవరి 23 : సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అయోధ్య శ్రీరామ పాదుక పట్టాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వైఎస్ ఆర్ మూర్తి మాట్లాడుతూ శ్రీబాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠతో యావత్ ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో శ్రీరామ నామస్మరణతో మార్మోగిందని, ఈ మహత్తర శుభ సమయాన సాక్షత్తు శ్రీమహావిష్ణు స్వరూపుడి వైభవాన్ని చాటి చెప్పే రీతిలో రామ భజనలు, సంగీతం, భక్తి కీర్తనలు, పట్టాభిషేకమహోత్సవం అత్యంత భక్తిభావంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీమాన్ సేనాపతి నిర్గుణ చార్యులు, ఆలయ కమిటీ కార్యదర్శి భానుప్రసాద్, కోశాధికారి సుబ్రమణ్యశాస్త్రి, రామనుజరావు, ప్రసాద్ రావు, సత్యప్రకాశ్, ఇందిర, కామేశ్వరి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 23 : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డీఈఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఆనంద్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు,11కేవీ ఏసీపీ ఆఫీస్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ పల్టన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11కేవీ జడ్జెస్ కాలనీ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్కేపురంలో..

ఆర్కేపురం, జనవరి 23 : విద్యుత్ సమస్యల పరిష్కారానికి కన్స్యూమర్ గ్రీవెన్సెస్ సమావేశం బుధవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ఆపరేషన్ హయత్‌నగర్ సబ్ డివిజన్(33బై11 కె.వి. ఆటోనగర్ సబ్ స్టేషన్ వద్ద) కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి సి.జి.ఆర్.ఎఫ్ చైర్ పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కన్స్యూమర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. వినియోగదారులు దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యలతో పాటు బిల్లుల్లో హెచ్చుతగ్గుల విషయంపై కూడా ఫిర్యాదు చేసి తగిన పరిష్కారం పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నూతన నియామకం

మలక్‌పేట, జనవరి 23: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్ కార్యదర్శిగా వీరమణి నియమితులయ్యారు. ఈ మేరకు సేవాదళ్ మహిళాధ్యక్షురాలు భవానీ త్రివేది మంగళవవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా నియమితులైన వీరమణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు అందేలా కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన భవానీ త్రివేదికి, ఆలిండియా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రికార్డుల్లో పేరు.. అక్కడ లేదు ఊరు

- రెవెన్యూ రికార్డుల్లో గ్రామం పేరు
- గ్రామ ఆనవాళ్లుగా బురుజు

గ్రామ ఆనవాళ్లుగా బురుజు

కందుకూరు, జనవరి 23: రెవెన్యూ రికార్డుల్లో ఊరు పేరు ఉంది. కానీ అక్కడి కెళ్లి చూస్తే అసలు ఊరే లేదు.. సాధారణంగా ఊరు అనగానే ఏం గుర్తు కొస్తాయి, చుట్టు పొలాల మధ్య ఉన్న ఇల్లు.. సందడిగా వీధులు, బడి, కనీసం గుడి... కానీ ఆ ఊరు పేరుకు మాత్రమే... కానీ అక్కడ ఇల్లు ఉండవు, ప్రజలు ఉండరు... ఎలాంటి సందడి కనిపించదు. అక్కడ పొలాలు మాత్రమే కనిపిస్తాయి. కానీ రెవెన్యూ రికార్డు సాక్షిగా అక్కడ ఊరు ఉంది. ఈ అరుదైన సంఘటన నేదునూరు పంచాయతీ అనుబంధ గ్రామంగా ఉన్న అల్లిఖాన్‌పల్లిలలో కనిపిస్తుంది.

కందుకూరు మండల పరిధిలోని నేదునూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లిఖాన్‌పల్లి గ్రామం రెవెన్యూ రికార్డుల్లో ఉన్నది. కానీ అక్కడ మాత్రం గ్రామం లేదు. కనీసం పురాతన ఇండ్లు కూడా కనిపించవు. రెవెన్యూ రికార్డుల్లో మాత్రం ఊరు పేరుంది. బురుజు రాముడగి విగ్రహం మాత్రం కనిపిస్తుంది. చుట్టు వ్యవసాయ పొలాలు ఉంటాయి, పూర్వకాలంలో మాత్రం ఊరు ఉండేదని పెద్దలు చెబుతున్నారు. అల్లిఖాన్‌పల్లిలో ఉంటే అనర్థమని అనుకొని ఒక్కొక్కరు గ్రామం విడిచి నేదునూరు గ్రామంలో ఉంటున్నారని పలువురు చెబుతున్నారు.

పూర్వం గ్రామం ఉండేది

గతంలో అల్లిఖాన్ పల్లి గ్రామం ఉండేది. గ్రామంలో ఉంటే అరిష్టమని తెలుసుకొని భయపడి గ్రామం విడిచి వెళ్లారని పెద్దలు చెబుతుంటారు. ఏది ఏమైన గ్రామం పేరు సురక్షితంగా ఉండడం సంతోషంగా ఉంది. అక్కడ వ్యవసాయ పొలాలు ఉన్న వారందరు నేదునూరు గ్రామంలో ఉంటున్నారు.

– రామకృష్ణారెడ్డి, సర్పంచ్, నేదునూరు

రెవెన్యూ రికార్డుల్లో ఉంది

అక్కడ వ్యవసాయ పొలాలు మాత్రమే కనిపిస్తాయి. రెవెన్యూ పరంగా భద్రంగా ఉంది. చాలామంది అల్లిఖాన్‌పల్లి గ్రామం ఎక్కడ అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాదు, శ్రీశైలం రహదారిపై సూచిక బోర్డు కూడా ఉంది. గ్రామ ఆనవాళ్లుగా బురుజు, రాముడి గుర్తు మాత్రం కనిపిస్తాయి.

– గోపాల్, తహసీల్దారు, కందుకూరు

పరామర్శ

చైతన్యపురి ప్రభాత్‌నగర్‌లోని దివంగత ఆర్ఎస్ఎస్ నాయకుడు షణ్ముఖ్ నివాసానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కార్పొరేటర్లు రంగా నర్సింహ గుప్త, పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

– ఎల్బీనగర్, జనవరి 23

వీధి వ్యాపారులకు చెక్కులు అందజేత

సైదాబాద్, జనవరి 23 : వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వీధి వ్యాపారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రుణాల చెక్కులను ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వీధి వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయటం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పథకానికి అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని, అర్హులకు బ్యాంక్ రుణాలు వచ్చే విధంగా చూడాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సంతోష్ నగర్ సర్కిల్ యూడీసీ ప్రాజెక్టు అధికారి రత్నమ్మ, మెడికల్ ఆఫీసర్ బీర్జున్నీసా, యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి వీరేందర్ యాదవ్, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాశ్ చందర్జీ, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, యూడీసీ ప్రాజెక్టు విభాగం సీవో యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత

పైప్‌లైన్ వేశారు..మరమ్మతులు మరిచారు

సైదాబాద్, జనవరి 23 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని పూసలబస్తీ కమాన్ నుంచి జీవన్ జ్యోతి సంఘం మీదుగా ఎల్‌సీహెచ్ కాలనీవరకు అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ ఏర్పాటు కోసం తవ్విన రోడ్డు మట్టిని అలాగే వదిలివేయటంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పైప్‌లైన్ పనులను పూర్తిచేసి ఐదు నెలలు గడిచినప్పటికీ జలమండలి రోడ్ ప్యాచ్ పనులను చేయకుండా అలాగే వదిలివేయటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జలమండలి నిధులతో సైదాబాద్ జలమండలి అధికారులు అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ నిర్మాణ చేపట్టి పనులను పూర్తి ఐదు నెలలు గడిచిన్నప్పటికీ నేటికి వ్యర్థ మట్టి కుప్పలను అలాగే వదలివేశారు. రోడ్డు తవ్విన ప్రాంతంలో ప్యాచ్ వర్క్ పనులను మొదలు పెట్టకపోవటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మధ్యలో పైప్‌లైన్ వేసి మట్టిని వదలివేయటంతో వాహనదారులు రోడ్డుపై ప్రయాణించాలంటేనే నరకయాతన అనుభవిస్తున్నారు. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు, స్థానిక కార్పొరేటర్‌కు ఎన్ని మార్లు విన్నవించుకున్న పట్టించుకోవటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు స్పందించి రోడ్ ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సైదాబాద్ జీవన్‌జ్యోతి సంఘం వద్ద ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

IN THE COURT OF THE HON'BLE XV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
OS. No. 2853 of 2023
Between:
1. Edla Narmada W/o Edla Satyanarayana D/o Ejapa Parandhama and others ... Plaintiffs
AND
1. The Tahsildhar Chairminar Mandal, Hyderabad
2. The Tahsildar Saroornagar Mandal, Ranga Reddy
3. Ejapa Arvind Kumar S/o Ejapa Parandhama, Aged about 70 years, Occ: Household, R/o. H. No. Plot No. 1, Road No.3, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy District.
4. All Concerned ... Defendants
The defendants are hereby put to notice that above referred plaintiffs have filed above suit for declaring them as legal heirs of late Sri Ejapa Parndhama and Late Smt. Ejapa Shankunthla. The above Hon'ble Court ordered for taking out publication against the Defendants and posted said suit on 20.02.2024 for their appearance. If any persons having any claim or objections etc, in the above regard may appear on said date 20.02.2024 before above Hon'ble court at 10.30 A.M. either in person or through counsel and submit their version. If there are no such claims received on said date, this Hon'ble court will proceed and dispose of suit hearing the other parties to suit.
Sd/- Mr. B SAI VAMSHI B.Com., LL.B., Associates and Advocates
Qtr. No. C-34, B-Blocks, Malakpet, Hyderabad-036., Ph:+91 8125999954

PUBLIC NOTICE
(Reg: Cancellation of Development Agreement Cum General Power of Attorney Dated: 03/02/2023)
It is to inform General Public and all concern that our client Mr. LAIQUE MOHAMMED S/o Nisar Mohammed, R/o H.No. 10-3-120, Sai Nagar Colony, Lingojiguda, Saroor Nagar, Rangareddy District 500035. T.S. the lawful owner and possessor of the land property bearing Plot No.4,5 & 6 admeasuring 415.5 Square Yards in survey No. 4, ward No. 10, Block No. 3. Situated at Lingoji Guda, Village Saroor Nagar Mandal, Rangareddy District, has cancelled the development Agreement cum General Power of Attorney Dated: 03.02.2023 Doct No. 620 of 2023 Regd. at 0/o. SRO, Saroor Nagar executed by our client in favour of M/s. LAXMI BHARAVI INFRA, represented by its partners Mr. V. SUNIL KUMAR S/o V. Madhava Rao and Mr. Sri. M. KRISHNATEJA, S/o Lingeswara Rao, Both the parties with their mutual consent cancelled the said development agreement date 03.02.2023 by executing a registered Cancellation deed Vide Document No. 299 of 2024 Regd. at 0/o.The S